REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 24-2-61

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 8

## పండిత గోవిందవల్లభ పంత్ అనారోగ్యస్థితి



కాంగ్రెస్ కురువృద్ధులు, హోంశాఖామాత్యులు శ్రీ గోవిందవల్లభపంత్ సోమవారంనాడు అకస్మికంగా జబ్బునపడి యింతవరకు తేరుకొనలేదు. వారికి యింకా స్పృహరాలేదు. మెదడులోని రక్తనాళాలు చిట్లడంమూలంగా ఈ పరిస్థితిగలిగింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టరు బి. సి. రాయ్ శ్రీ పంత్ చికిత్స నిమిత్తం ప్రత్యేకంగా కలకత్తా నుండి వచ్చి రెండు రోజులపాటు వారి చెంతనే వుండిపోయారు. ప్రవీణులైన మరొక ఆరుమంది డాక్టర్లు ఎప్పటికప్పుడు వారిపరిస్థితిని గమనిస్తూ చికిత్స చేస్తున్నారు. వ్యాధికి శ్రీ పంత్ తీవ్రమైన ప్రతిఘటననిస్తున్నారని, వారిగుండె బాగున్నదని, జ్వరం తగ్గిపోయిందని డాక్టర్లు ప్రకటించారు. కాని ఈ రోజు వుదయం వార్తల ననుసరించి వారి పరిస్థితి ఆందోళనకరంగానే వున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ మహారథులలో మిగిలి వున్న కొద్దిమందిలో శ్రీ పంత్ ఒకరు. కాంగ్రెస్ అగ్రనాయకుడుగా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర హోంశాఖామాత్యుడుగా పటేల్‌తర్వాత వుక్కుమనిషి అనిపించుకున్న వ్యక్తి శ్రీ పంత్. ప్రధాని శ్రీ నెహ్రూకు కుడిభుజము. దేశంలోని కాంగ్రెసు భిన్నవర్గాలకు సంయమన కేంద్రం శ్రీ పంత్. వారు యీ రుగ్మతనుండికోలుకొని పరిపూర్ణ ఆరోగ్యవంతులై, యింకా కొంతకాలం దేశానికి సేవజేయాలనిభగవంతునిప్రార్థిస్తున్నాం.

## ★ విఫలమవుతున్న యూనిటీఫ్రంటు ప్రయత్నాలు
## ★ శ్రీ ఏ. సి. మంత్రిత్వం : పత్రికల వార్తలు
## ★ మంత్రివర్గ ముఠాపాలన: హైకోర్టు తీర్పులు

ఆంధ్ర శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభమైంది. ఈ రోజు (24 తేది) సాయంకాలం పార్టీసమావేశం జరుగనున్నది. పార్టీ కార్యవర్గ ఎన్నికకూడా మార్చి 12 తేది నిర్ణయం జరిగింది. ఇదన్నీ గాక హైకోర్టు తీర్పు ఫలితంగా విద్య, రవాణా శాఖామాత్యులు శ్రీ పట్టాభిరామారావు రాజీనామా యివ్వడం, ముఖ్యమంత్రి దాని నామోదించకుండా, జడ్జిమెంటుకాపీ వచ్చేవరకు వారిని పంజీవయ్య మంత్రివర్గ సభ్యునిగా సమీపించిందన్న వాతావరణం ఫ్రంటువారు కల్పించగా, ప్రధాని శ్రీ నెహ్రూవిద్య దానికి తూటు గొట్టిపోయారు. కార్యవర్గం ఎన్నిక జరిపించవలసిందని, తరచు పార్టీసమావేశాలు పిలువవలసిందని సలహా యిచ్చారు. దానికి మంత్రివర్గీయులు అంగీకరించారు. దానితో కార్యవర్గ ఎన్నిక పేరుతో మంత్రి, ముఖ్యమంత్రిని అభిశంసించదలచిన ఫ్రంటు ప్రయత్నం

## ఆంధ్రరాజకీయాల భవిష్యత్ స్వరూపం ★

ఇక ఫ్రంటుకు బలమంటూ మిగిలిన ఏకైక మార్గం ప్రత్యక్షంగా శ్రీ సంజీవయ్యను

# నేటి కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో తేలుతుందా?

పదవిలో వుండరాదని కోరడం జరిగింది.

ఈ సంఘటనలన్నీ ఎందుకుపేర్కొనవలసి వచ్చిందని ప్రశ్నించవచ్చు. యూనిటీఫ్రంటువారు మంత్రివర్గీయులను వలలో వేయుటకు పన్నుతున్న పన్నాగం వున్నవి ఛేదించుకుంటూ వారు నిరపాయంగా బయట బడుటను పై సంఘటనలు కొంత తెలియజేస్తాయి.

మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఎంతో కాలానికి పార్టీలో పెద్దసంచలనాన్ని తెచ్చి 148 సంతకాలు సేకరించి నాయకునికిచ్చి, శ్రీ

విఫలమైంది, వారిలోని వుత్సాహం, వుద్వేగం చల్లబడి పోయినవి. 1962 వరకు అధికారాన్ని నిల్పుకోవడమే ముఖ్యం కాబట్టి, నిరుపయోగమైన పార్టీ కార్యవర్గాన్ని కబళించాలనే పట్టుదలను మంత్రివర్గీయులు ప్రదర్శించకపోయినా ఆశ్చర్యంలేదు. అప్పుడు ఫ్రంటువారు శ్రీ నరోత్తమరెడ్డిని రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష స్థానంనుండి దింపి ఏమి ఫలితం పొందారో, అటువంటి ఫలితాన్నే పార్టీ కార్యవర్గ విషయంలోగూడా పొందగలరు.

శ్రీ నెహ్రూ వచ్చిపోయిన తర్వాత మంత్రివర్గంపై యుద్ధానికి ఫ్రంటుకు దొరికిన మరొక బలమైనకారణం, శ్రీ పట్టాభి రామారావుపై హైకోర్టుచేసిన విమర్శలు. హైకోర్టు తీర్పుతర్వాత మంత్రివర్గంలో శ్రీ పట్టాభిరామరావు స్థానాన్నిగూర్చి చర్చించుటకు పార్టీని సమావేశ పరచవలసిందిగా నలభైమంది సభ్యులు సంతకాలుచేసి నోటీసు అందజేశారు. ఈ నోటీసుకు ముందే పార్టీ సమావేశాన్ని పిలుస్తూ ప్రకటన జరిగింది. అంతేగాదు, పట్టాభిరామారావుగారు మంత్రిత్వానికి రాజీనామా యిచ్చారు. జడ్జిమెంటుప్రతి రాలేదనే సాకైన, బలమైన కారణాన్ని జూపి, రాజీనామా నామోదించకుండ పట్టాభిరామారావును మంత్రిగానే వుంచారు ముఖ్యమంత్రి. ఫ్రంటువారు తమ బలప్రదర్శనకు అవకాశంగా తీసుకోదలచిన యీ సమస్య, చర్చకు రాకముందే నిర్వీర్యమైపోయింది ఈ విధంగా రెండవ ప్రయత్నంగూడా ఫ్రంటు విఫలంకావడం తథ్యంలేదేమో!

ఇక మిగిలివున్నదల్లా మంత్రులపై అభియోగాల జాబితా. వీటినిగూర్చి నేటి సమావేశంలో చర్చ జరుగవచ్చునని అంటున్నారు. ప్రధాని రాజీసూచనల ననుసరించి ముఖ్యమంత్రి- శ్రీ బ్రహ్మానందరెడ్డి వగైరాలు పరిశీలించక ముందు, పార్టీలో యిలాంటి చర్చకు అవకాశ మున్నదోలేదో తెలియదు. ఒకవేళ వున్నా, యివన్నీ నిత్యపాలనకుసంబంధించిన విషయాలని త్రోసివేయబడదమో, లేక వీటన్నిటిని పరిశీలింపజేస్తామని తప్పించుకోవడమో జరిగే అవకాశం లేకపోలేదు. అప్పుడు యీ కారణంగాగూడా ఫ్రంటు ఆశయం నెరవేరే ఆశ కనబడదు.

అభిశంసించడం; దీనికి నెహ్రూ సుముఖుడు కాదు; హైకమాండు అనుమతించదు. వీనిని లెక్కచేయకుండ ఫ్రంటు సాహసాన్ని ప్రదర్శిస్తుందా? ఆ సాహసం సఫలమయ్యే బలమున్నదా? కనుచూపుమేరలో యిలాంటి దృశ్యం కనుపించడంలేదు. కాని ఉత్తరప్రదేశ్ బిహారు తిరుగుబాటు చూచినతర్వాత, కాంగ్రెస్ కార్యవర్గ అభిమతానికి విరుద్ధంగా ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గ రాజీనామాకు శాసనసభ కాంగ్రెస్ పార్టీ తీర్మానించినతర్వాత, కాంగ్రెస్ వాదు

— కొరవ 12.వ పేజీలో.

జమీన్‌రైతు

ప్లవ ఉగాది కానుక

17–3–61 తేది వెలువడుతుంది.

విశ్వకవి వర్ణముఖచిత్రం - విజ్ఞానదాయకమైన వ్యాసాలు - రసస్ఫోరకమైన పద్యాలు, గేయాలు - ప్లవనామ సంవత్సర ఫలితాలు మున్నగు అనేక ఆకర్షణీయాంశాలతో అలరారుతుంది.

ప్రకృతి దృశ్యాలు, ప్రత్యేకచిత్రాలు కార్టూనులు స్వీకరించబడును.

ప్రకటనదార్లకు సదవకాశం

మేనేజరు - జమీన్‌రైతు—నెల్లూరు

ఫోను : 280. గ్రాము : నిర్మల.

— నిర్మల —

కాఫీపొడి :: వక్కపొడి

అన్ని షాపులలో దొరకును

వ్యాపారస్థులకు మంచి కమిషను

నిర్మల కాఫీ వర్క్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు




# కీన్యా కీచులాటలు

## ఆసియా విమోచనం అట్లీ ప్రభుత్వానికి అలంకారమైనట్లే, ఆఫ్రికా విమోచనం మాక్మిలన్ ప్రభుత్వానికి అలంకారమవుతుంది

ఆఫ్రికా ఖండంలో కొన్ని పోరాటాలు చెయ్యవలసియున్నది. ఆఫ్రికాలో విమోచనానికి రెండు అడ్డంకులున్నవి. ఒకటి: సామ్రాజ్యవాదుల విద్రోహం. రెండు: ఆఫ్రికా తెగల కొట్లాటలు. పైనుంచి సామ్రాజ్యవాదం, క్రిందినుంచి తెగ తత్వం విమోచనం పొందే దేశాలను బాధించగలవు. ఈ రెంటినీ గట్టిగా ఎదుర్కొనవలెననే నిశ్చయంతోనే ఇకమీదట స్వరాజ్యసమితిదళాలు ఏ ఆఫ్రికా ప్రాంతంలోనైనా తోరబడవలెను.

ఒక్కొక్కసారి ఆయం దెబ్బతిన్న సామ్రాజ్యవాదం, దెబ్బతినబోయే తెగ తత్వం రెండూ కలిసి విమోచనంపొందేప్రాంతాన్ని హింసించగలవు. కాంగోలో రమారమి ఇంతేజరిగింది గదా!

ఇదీగాక, విమోచనోద్యమానికి నాయకులైనవారిలోనైతేం తెగ తత్వాలు చావలేదు. కీన్యాలో చూడండి ఏమవుతున్నదో! ఇటీవల మనదేశానికివచ్చి, భావనగర్ కాంగ్రెస్ సమావేశంలో గంభీరోపన్యాసాలు చేసి, నెహ్రూ ఆశీర్వాదాన్ని పొంది వెళ్లిన ఉంబయా పరిస్థితి మహాక్లిష్టంగా వుందంటున్నారు.

ఉంబయా లువో తెగనుంచి ఉద్భవించాడు. కార్మికసంఘాలకు ఇతడు నాయకుడు. కానూ (KANU – కీన్యా ఆఫ్రికా నేషనల్ యూనియన్) పార్టీకి ఇతడు కార్యదర్శి. ప. యూరప్‌లో, అమెరికాలో ఇతడికి మంచిపేరు ప్రఖ్యాతులు వచ్చినవి. ఈ పార్టీకి ఉపాధ్యక్షుడు ఓగింగా ఓడింగా; ఇతడూ లువో తెగవాడే, కాని, ఇటీవల ఈయన చైనా, రష్యా, తూ. యూరప్ దేశాలు పర్యటించివచ్చి, తూర్పు ఆఫ్రికాకు కమ్యూనిజం చాలమంచిదని చెప్పినాడట. (పటం చూడండి; మధ్య ఆఫ్రికాలో గల కాంగో కానుకొని తూర్పు ఆఫ్రికాలోవున్న దేశాలివి: యుగాండా, కీన్యా, టాంగన్యికా, న్యాసాలాండ్‌లో కొంతభాగం, మొజాంబిక్‌లో కొంతభాగం-వీటిలో తూర్పున కొనలో వున్నది కీన్యా). ఈ ఓడింగా మద్దతును పొంది టాంగన్యికా ప్రజానాయకుడు [illegible] ఉంటేవూ నామధారి ఎర్రప్రపంచపు దేశాలలో ఆయా ప్రభుత్వాల సన్మానాలు పొందినాడట కూడా.

ఈ ఓడింగాను కానూపార్టీ ఉపాధ్యక్ష పదవినుంచి తొలగించారు – ఉంబయా ఒత్తిడివలన. అదే మొదలు పరస్పర నేరారోపణలు. కీన్యారంగంలో ఇంకొక విశేషం కలిగింది. తగాదా కేవలం కమ్యూనిజం పైపుకు మొగ్గే ఓడింగా – పాశ్చాత్యరాజ్యాల కనుసన్నలలో వుండే ఉంబయా గారలమధ్య మాత్రమే కాదు. ఉంబయా మరికొందరు విరోధులను పుట్టించుకున్నాడని అంటారు.

ప్రస్తుతం కారాగారంలోవుండే జోమో కీన్యాటా కీన్యా ప్రజలకందరికీ మాన్యుడైన నాయకుడు. బహిరంగంగా ఆయన విడుదలను కోరుతూ, ఆయనకు జేజేలు కొడుతూ, స్వతంత్ర (కొంత పరిమితమైనా, త్వరలో కీన్యా అనుభవించబోవు స్వాతంత్ర్యం సైతం అధికంగా అధికారాన్ని ఆఫ్రికనులకు అందచేస్తుంది) కీన్యా ప్రథమ ప్రధానమంత్రి తానే కావలెనని ఉంబయా తంత్రం చేస్తున్నాడని కొందరంటున్నారు. జోమో కీన్యాటా కికుయూ తెగవాడు. మావ్–మావ్ అనే హింసాయుత ఉద్యమాన్ని లేవదీసినందుకని కికుయూ తెగవారిని బ్రిటిష్ పెత్తందార్లు విపరీతంగా హింసించారుగాని ఆ ఉద్యమం అణచబడినతర్వాత కికుయూ తెగకు కాస్త చేతులాడించడానికి స్వేచ్ఛదొరికింది. ఆ తెగకు చెందిన ఒక ప్రజానాయకుడు డాక్టర్ ముస్యా నైరోబీలో ఉంబయా నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నాడు. నైరోబీ తూర్పు నియోజక వర్గంనుంచి స్వతంత్ర కీన్యా శాసనసభకు ఉంబయా రావలసివున్నాడు; 'బిడ్డా! ఆ స్థానం ఇకనీకుదక్కదు. నేను అక్కడనుంచే పోటీచేస్తున్నాను' అని నైరోబీ నోటీసిచ్చినాడట.

జోమో కీన్యాటా వెంటనే విడుదలైతే, కానూపార్టీ బలపడుతుంది; ఎన్నికలలో గట్టిగా నెగ్గుతుంది; ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యాన్ని కలిగివుంటుంది. కాని, 'శాంతి–భద్రతల'కొరకు కీన్యాటాను బ్రిటిష్ ప్రభుత్వం ఇంతలో విడిపించదలచుకోలేదు; ఆ నాయకుని కారాగారవాసం మునుపటికంటె సుఖప్రదంగా చేయబడినది; అంతే; అంతకుమించి కీన్యాటా విషయంలో ఒక్కడుగు ముందుకు వేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

ఈ పరిస్థితులలో ఉంబయాబృందం బలహీనపడి, ఓడింగా చేతికి కానూపార్టీ చిక్కితే, కీన్యాటా విడుదల మరింత కాలం పట్టునేమో! 'మావ్–మావ్' తో పని కీన్యాటా పట్టుబడకపూర్వం, మాస్కోలో అనేకసంవత్సరాలు ఆయన కాలంగడిపెనట. అట్టివాడు విడుదలైవచ్చి ఓడింగాతో కలిస్తే, అగ్నికి వాయువు తోడైనట్లుండి, తూర్పు ఆఫ్రికాలో కమ్యూనిజం వ్యాపించేఅవకాశం కలుగుతుందని బ్రిటిష్ వారి భీతి.

ఉంబయా పాశ్చాత్యులకు అమ్ముడుపోయాడనీ, అమెరికా ద్రవ్యంతో తన పరిస్థితిని పదిలం చేసుకున్నాడనీ, మితవాదిగా మారి

—కొరవ 11-వ పేజీలో.



35-వ అమెరికా అధ్యక్షుడుగా అధికారస్వీకారం చేసేరోజు ఆనంద వికసిత వదనుడైన కెన్నడీ, వారిసతి జాక్విలిన్

# ఈ వారం లో మన దేశం

## ఎలిజబెత్‌రాణి

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్, ఆమెభర్త ఫిలిప్ రాకుమారుడు తమ రెండువారాల పాకిస్థాన్ పర్యటనను ముగించుకొని, మరల తమ భారత సందర్శనం రెండవఘట్టం ప్రారంభించారు. ఈసారి బ్రిటిష్ పెట్టుబడులతో నిర్మింపబడిన దుర్గాపూర్ ఉక్కు కర్మాగారమును సందర్శించి, కలకత్తా నగరంలో రాజదంపతులు తమజీవితంలో అపూర్వమైన, మరపురాని స్వాగతం పొంది, తర్వాత దక్షిణభారత దేశయాత్ర ఉపక్రమించారు. ఈవారం మద్రాసు నగరంలో ఎలిజబెత్ రాణి ఫిలిప్ రాకుమారుడు అఖండ స్వాగతం పొందారు. బెంగుళూరును, మైసూరు, నందికొండలు సందర్శించారు. మద్రాసు స్వాగతంకూడ అపూర్వమైనది. మద్రాసునగర చరిత్రలో యింతటి ఘనస్వాగతం ఏ విదేశాధిపతి పొందియుండలేదంటే అతిశయోక్తికాదు. బ్రిటిష్ రాజ దంపతుల రాక సందర్భంలో మద్రాసునగర స్వరూపమే మారిపోయిందా అనిపించింది. రాణికి స్వాగతం పలుకుతూ కట్టిన తోరణాలు, ఆర్చీలు, గృహాలంకరణలతో మద్రాసునగరం మనోజ్ఞంగా శోభించింది. మీనంబాకం విమాన కేంద్రంనుండి మద్రాసునగరంవరకు 19 మైళ్ళ పొడవునా పదిలక్షలమంది జనసందోహం రాజదంపతులకు సంతోషాతిశయాలతో స్వాగతమిచ్చారు. గవర్నర్ విష్ణురాం మేధి, ముఖ్యమంత్రి కామరాజ్ ఇతరత మంత్రులు రాజదంపతుల మద్రాసు సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కృషి సంతోషకరం. విందులు, వినోదాలే గాక దక్షిణాదిసంస్కృతి ప్రతిబింబించడం ఈ స్వాగతం ప్రత్యేకత. రాజభవన్ స్వాగత సందర్భంలో వైజయంతిమాల, పద్మిని, రాగిణి, కమలాలక్ష్మణ్‌ల భరతనాట్య ప్రదర్శనలు రాణిని ముగ్ధురాలనుగా చేశాయి. రెండవరాకుమారుడు ఆండ్రూస్ ప్రథమ జన్మదినోత్సవం జరుపుకోవడం, మద్రాస్ యాత్రలోని విశిష్టతగా చెప్పవచ్చు. మద్రాసు మైసూరుల పర్యటనవల్ల భారతీయ సంస్కృతిలోని వైవిధ్యం గాంచుటకు రాజదంపతులకు అవకాశం కలిగింది. కాని వారి కార్యక్రమంలో హైదరాబాద్ నగరం, నాగార్జునసాగర్‌ను సందర్శనం చేసివుంటే వారి దక్షిణదేశయాత్ర సమగ్రంగా వుండెడిది.

—కొరవ 12-వ పేజీలో.



# ఇతర జిల్లాలు

# గుంటూరు జిల్లాలో బస్సుల జాతీయకరణం

—o—

## రవాణామంత్రి శ్రీ పట్టాభిరామారావు పాత్రను గూర్చి ఆంధ్ర హైకోర్టు తీవ్రవిమర్శలు

గుంటూరుజిల్లా బస్సుల జాతీయకరణ సందర్భంలో రాష్ట్రప్రభుత్వంమీద శ్రీ సత్య నారాయణ ట్రాన్స్‌పోర్టు కంపెనీ తెచ్చిన రిట్ దావాపై ఆంధ్రా హైకోర్టు డివిజన్ బెంచి జడ్జీలు ఇచ్చినతీర్పు, మంత్రి శ్రీ పట్టాభి రామారావు రాజీనామాకు దారితీసేట్లున్నది. ఈకేసులో పిటీషనర్లపట్ల ప్రత్యేకమైన ద్వేష భావంతో ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖా మాత్యులు శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు వ్యవహరించినట్లు స్పష్టమైందనీ; న్యాయస్థానానికి పేదలైనా, ధనికులైనా, సామాన్యులైనా, మంత్రులైనా సమానులే కాబట్టి యీ విచారణలో పాల్గొనేందుకు మంత్రికి అర్హతలేదని ఆంధ్రా హైకోర్టు జడ్జీలు మనోహరప్రసాద్, యస్. కుమరయ్య గారలు తీర్పుయిచ్చారు. ఈతీర్పులో మంత్రి శ్రీ పట్టాభిరామారావు మీద జడ్జీలు చేసిన విమర్శలు చాల తీవ్రమైనవిగా వున్నాయి.

విచారణ సందర్భంలో బయల్పడిన విష యాలనుబట్టి సంక్షిప్తంగా కేసు చరిత్రయిది: బస్సుల జాతీయకరణ బిల్లు సందర్భంలో గుంటూరు జిల్లాలోని 10 బస్సు రూట్లను స్వాధీనం చేసుకుంటామని 1960 మే నెల 26 తేది రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినప్పుడు క్రమవిధానంలో బస్సుల జాతీయకరణం జరుగుతుందని బస్సు యజ మానులు భావించారు. ఇంతలో ప్రదేశ్ కాంగ్రెస్‌లో ముఠాపోరాటం ప్రారంభ మైంది. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘం పోటీ సందర్భంలో గుంటూరు జిల్లాలోని శ్రీ సత్యనారాయణ మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ తుమ్మల రామకోటయ్యను ట్రాన్స్‌పోర్టు శాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావు హైదరాబాదుకు పిలి పించి కొందరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘసభ్యు లను లోగట్టుకొని తనవర్గశిబిరానికి చేర్పించ మని కోరుతూ బాధ్యత నప్పగించారు. ఈ విషయంలో రామకోటయ్య విఫలమై రవాణాశాఖామంత్రి ఆగ్రహానికి, బెదరింపుకు గురయ్యారు. ఆతర్వాత గుంటూరుజిల్లా బస్సుల జాతీయకరణం కార్యక్రమ సరణి తారుమారై పోయింది. దానిమీదట శ్రీ రామకోటయ్య హైకోర్టులో రిట్ దాఖలు చేసారు. మంత్రి తనపట్ల కక్షతో వ్యవహ రించారని వాదించారు. పిటీషనర్ల వాదాన్ని రవాణాశాఖామంత్రి నిరాకరించారు. ఉభయ వాదాలువిని, హైకోర్టు జడ్జీలు 'ఎవరు చెప్పింది నిజం' అన్న అంశాన్ని తేల్చి వేశారు.

ఈ తీర్పులో న్యాయచట్టం మూలసూత్రా ల్లోకి న్యాయాధిపతులు వెళ్లారు. అడ్వోకేట్ జనరల్ తనవాదనలో బాధ్యతాయుత స్థానం లోవున్న మంత్రి తప్పుడు సమాచారం చెప్ప వలసిన అవసరం లేదని వాదించారు. నర్స రావు పేటనుండి శ్రీ రామకోటయ్య మంత్రి గారికి టెలిఫోన్ చేసినట్లు తన అఫిడవిట్‌లో చెప్పారు. అటువంటి ట్రంక్ కాల్ శ్రీ రామ కోటయ్య నుండి తనకసలు రానేలేదని మంత్రి అన్నారు. రామకోటయ్యను మంత్రివద్దకు పట్టు కొచ్చిన బుజ్జయ్య విషయంలో, మొదటి అఫి డవిట్‌లో శ్రీ బుజ్జయ్యను అసలే ఎరుగననీ; రెండవ అఫిడవిట్‌లో బుజ్జయ్యతో పరిచయం గురించి తాను అవుననీ కాదనీ ఏమీ నిర్ధార ణగా చెప్పలేనిస్థితిలో లేనని రవాణాశాఖా మంత్రి అన్నారు. ఇటువంటి నిర్లక్ష్యమైన సమాధానాన్ని మంత్రి చెప్పడం ఆశ్చర్య కరంగావుందని హైకోర్టు న్యాయాధిపతులు అన్నారు. ఎవరో ఉన్నతపదవిలో వున్నారని చెప్పి ఆయననోటివెంట ఏమివచ్చినా అదంతా వేదాక్షరాలవలె తీసుకోడానికి వీల్లేదనీ, న్యాయం ముందు పెద్ద-చిన్న తారతమ్యం వుండదనీ, ధనికులైనా దరిద్రులైనా, బాధ్య తాయుత స్థానాల్లోవున్నా, లేకపోయినా న్యాయ చట్టంముందు అందరూ సమానులే అన్నదృష్టిలో హైకోర్టు జడ్జీలు యీ కేసును పరిశీలించి పిటీషనర్లు అఫిడవిట్‌లో తెలియజేసిన విషయాలన్నీ యథార్థాలనడా నికి చాలా ఆధారాలు చూపారనీ, మంత్రి చెప్పిన సమాధానం అసలు విషయాన్ని దాట వేసేదిగా వుందని న్యాయమూర్తులు అభి ప్రాయపడ్డారు. పిటీషనర్ల వాదం నిరాకరించ డానికి మంత్రి తగినసమాధానం చూపి లే నప్పుడు దానికి వీలుగా వుండేదని, ఆయన అట్లా చేయలేక పోయారన్నారు. కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో మంత్రి శ్రీ పట్టాభిరామా రావు చాల ఆసక్తుడైవున్న విషయం, అం దులో ఆయన ప్రముఖపాత్ర వహించుచున్న విషయం, పిటీషనర్ (రామకోటయ్య) తో తమ గ్రూపును బలపర్చేవారిని కూడగట్టవల సిందిగా చెప్పినట్లు, ఆ విధంగా చేయలేపోతే పిటీషనర్‌ను బెదిరించిన విషయం కాదనడా నికి ఆధారాలు లేవనీ, ఆయన బెదరించా డంటే అది అసాధ్యమైన విషయమేమీ కాదనీ, కాని యీ బెదరింపు ఒక ప్రత్యేక విషయంలో, బస్ జాతీయకరణ విషయంలో జరగడం గమనార్హమని న్యాయాధిపతులు అన్నారు.

ఈ బస్ జాతీయకరణవిషయాన్ని యితర విషయాలతో ముడిపెట్టకుండా నిర్ణ యించవలసినబాధ్యత మంత్రిమీద వుండేదని,

—తరువ 9వ పేజీలో.



ప్రధాని భవన ప్రాంగణంలో శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీలు వెంటరాగా విందుకు పోతున్న ఎలిజబెత్‌రాణి దంపతులు

# దేశీయ వైద్యాల గౌరవ ప్రతిష్ఠలు పెంపొందజేస్తాము

—:x:—

## నెల్లూరులో రాష్ట్ర దేశీయవైద్యుల మహాసభ: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హామీ

ఆంధ్రప్రదేశ్ తృతీయ దేశీయ వైద్య మహాసభలు యీనెల 18, 19 తేదులలో నెల్లూరు వి.ఆర్.కాలేజి ఆవరణంలో విజయ వంతంగా జరిగాయి. ఈమహాసభను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీ వయ్య ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ కె. వెంకటబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు. మునిసిపల్ ఛైర్మన్ సౌదాగర్ మహబూబ్ ఖాన్ గారు పతాకమును ఆవిష్క రించారు. 200 మంది డాక్టర్లు ప్రతినిధులుగా వచ్చి పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ జె. నారాయణయ్యగారు ముఖ్యమంత్రికీ, ప్రతి నిధులకు స్వాగతంచెప్పుతూ, ఆయుర్వేదం, యునాని వైద్యవిధానాలను నవీనపరచి, పునరుజ్జీవింపజేసి సమన్వయమైన భారత జాతీయ వైద్యవిధానాన్ని రూపొందించాలని కోరుతూ దేశీయవైద్యులకు జీతాలవిషయంలో యితరత్రా మంచిసౌకర్యాలు కల్పిస్తే దేశీయ వైద్యానికి సముజ్జ్వలభవిష్యత్తు కలదని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లా డుతూ, ఏ వైద్యవిధానం మంచిదనే వివాదం దేశం మొత్తంమీద జరుగుతున్నదనీ, దేశీయ వైద్యవిధానానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవ సరాన్ని తాము గుర్తించామని చెప్పారు. ఈ మహాసభ తీర్మానాలను ఆరోగ్యశాఖామంత్రి చేత పరిశీలనచేయించి తగిన సహాయం చేస్తామనీ, దేశీయవైద్యులకుకూడ గౌరవ మిచ్చి, వారి ప్రతిష్ఠను పెంచే ప్రయత్నం చేస్తా మనీ, వివిధుల పలహాలుపొంది కొన్ని మార్పులు తీసుకవస్తామని ముఖ్యమంత్రి హామీయిచ్చారు. ఇంకా 10 సంవత్సరాలకు గూడ యాం. బి. బి. యస్. డాక్టర్లు గ్రామీ

—తరువ 11.వ పేజీలో.

స్థాపితం: 1906. హెడాఫీసు : ఉడిపి (సౌత్ఇండియా)

The Canara Banking Corporation Ltd.,

దికెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్


లిమిటెడ్.

(షెడ్యూల్డు బ్యాంకు)

54 ఏండ్లుగా బాగా స్థిరపడిపోయి - ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మహారాష్ట్ర, మైసూరు, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో పరివ్యాప్తమై పలరీతిగా 60 బ్రాంచీలు అల్లుకొనివుంటూ - అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపార లావాదేవీలను యీ బ్యాంకు కొనసాగిస్తున్నది. దేశమంతటా ఏజన్సీ ఏర్పాట్లుగూడ కలిగివున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో యీ బ్యాంకు బ్రాంచీలు

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ * నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * చీరాల * తాడిపత్రి.



# జమాబందీ బత్తాలు: సర్‌చార్జి లెక్కల ప్రతిఫలాలు

—o—

## గూడూరుతాలూకా గ్రామోద్యోగుల తీర్మానాలు

గూడూరు తాలూకా గ్రామోద్యోగుల మహాసభ తూర్పు గూడూరు కరణం శ్రీ జి. పట్టాభిరామయ్యగారి యింటిలో, శ్రీ రావూరు సుందరరామయ్యగారి అధ్యక్షతన 2 తేది జరిగింది.

వంశపారంపర్యపు హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టుతీర్పుకు ఆందోళనచెందుతూ, ఈ విషయమై రాష్ట్రప్రభుత్వంతో సంప్రతించి తగుచర్యలు జరుపవలసిందిగా రాష్ట్రసంఘమును కోరుతూ; 1367 ఫసలీ సర్‌చార్జిలెక్కలు వ్రాసినందుకు తగు ప్రతిఫల మివ్వవలసిందిగా కాసిల్దారును కోరుతూ; యీ ప్రతిఫలం ఇవ్వనికారణంవలన ఫసలీలకు సర్‌చార్జిలెక్కలు వ్రాయకూడదని నిర్ణయిస్తూ; జమాబందిజరిగి పదిమాసాలు గడచినా యిప్పటికీ బత్తాలు యివ్వనందుకు విచారాన్ని ప్రకటిస్తూ; గ్రామసౌకర్ల కోరికను తీర్చవలసిందిగా కోరుతూ; తాలూకా కార్యవర్గానికి శ్రీ తిమ్మారెడ్డి వేలు గోపాలరెడ్డిగారిని అధ్యక్షులుగా, శ్రీ పర్వేపల్లి వెంకటశేషయ్యగారిని ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కె.వి. సుబ్బారెడ్డిగారిని సహాయ కార్యదర్శిగా, శ్రీ ఘూర్జటి వెంకటరమణయ్యగారిని కోశాధికారిగా; శ్రీయుతులు పర్వేపల్లి రామకృష్ణయ్య, పెళ్లేటి కోటిరెడ్డి, చెన్నూరు పట్టాభిరామయ్య, బి. పార్థసారథి, డి. వి. చలపతిరావు, చిల్లకూరు పోలిరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మర్దాలి రమణారెడ్డి, వేగూరు కృష్ణారెడ్డి, ఈదూరు వరదయ్య, జి. వి. కృష్ణయ్య, విదూరు సుబ్బరామయ్య, తిలువూరు వెంకటసుబ్బయ్య, వేగూరు రమణారెడ్డి, ఈదూరు శ్రీహరి, మర్దాలి కృష్ణమూర్తి గారలను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకుంటూ తీర్మానించబడింది. జిల్లా, రాష్ట్ర కమిటీ డెలిగేట్ల ఎన్నికకూడా జరిగింది.

—కార్యదర్శి.

### పొదలకూరు హైస్కూలు

ప్రథమవార్షికోత్సవం జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు జిల్లా పరిషత్తు కార్యదర్శి మల్లికార్జునం, డి. ఇ. ఓ. వెంకటరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి, పొదలకూరు సమితి అధ్యక్షులు కాకాణి రమణారెడ్డి ప్రభృతులు వుపన్యసించిరి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బహుమతులు పంచారు.

శ్రీ యం. వి. యల్. నరసింహాచార్యులు గారు రచించిన 'నాడు–నేడు', హిందీ పండితుడు శ్రీ ఏ. గోపాలకృష్ణగారు వ్రాసిన "వారణాసికా వ్యాపారి", శ్రీమతి రూతమ్మ శిక్షణలో నృత్యములు ప్రేక్షక రంజకంగా ప్రదర్శింపబడినవి. హెడ్మాష్టరు శ్రీ వి. రామయ్య వందనసమర్పణం గావించారు.

—డి. నారాయణ.

# గంగాదేవి కటాక్షానికి పాత్రులైన కనుపూరుకాల్వ రైతాంగం

## —డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి శుభాకాంక్ష

కనుపూరు కాల్వ శంకుస్థాపనోత్సవ సందర్భంలో, ఆ కాల్వ కార్యరూపం పొందుటకు ఎంతగానో సహాయపడిన కేంద్ర పారిశ్రామిక వ్యయ శాఖామాత్యులు డాక్టరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, శాసనసభ్యుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారి ద్వారా యీ క్రింది శుభాకాంక్ష తెలియజేశారు:–

"కనుపూరు కాలువ శంకుస్థాపనకు 14 తేది సంగంవద్ద అధికారయుతంగా లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుగుతుండడం సంతోషదాయకం. ఆరోజే పార్లమెంటు బడ్జెటు సమావేశంకూడా ప్రారంభమవుతున్నందువల్ల, నేను అందులో పాల్గొని, ఎంతోకాలంగా ఆ స్కీముకోరకు కలలు కంటున్న ప్రజల ఆనందంలో పాలుపంచుకోలేనందుకు విచారిస్తున్నాను.

"ప్రతిసంవత్సరం పంటలులేక, ఎండిపోతున్న పైర్లనుచూస్తూ కనుపూరు కాల్వ రైతాంగం ఎన్నో కష్టనష్టాలకు గురియైనది. పశువులకు మేతకూడా లేక పశుసంపద క్షీణించింది. గ్రామాల్లో పశువులు ప్రాణాలు కోల్పోయాయి. కొన్నిసార్లు ఆ రైతులు భరించలేని కష్టాలకు లోనయ్యారు. ఇప్పుడు యీ కనుపూరు కాల్వ స్కీమువల్ల ఆ కష్టములంతయూ గతకాలపు స్మృతులుగా మారగలవు. ఇకముందు వారికి నమ్మకమైన నీటి పారుదల సౌకర్యముంటుంది. వారు ఏటా ఫలితాన్ని పొందగలరు.

"దీనినిగూర్చి నేనెంత ఎక్కువగా ఆలోచిస్తే, గంగాదేవిప్రభావం ఎంతఅధికమో అని అనిపిస్తున్నది. ఆమె ఆహారాన్నివ్వగలదు; విద్యుత్తునూ ప్రసాదించగలదు. ఆమె అన్నపూర్ణ. ఆమె శక్తిస్వరూపిణి. ఆమెవున్న చోట లక్ష్మీ సరస్వతులుకూడా తాండవించగలరు.


"ఇన్ని సంవత్సరాలనుండి గంగాదేవి కటాక్షానికి కనుపూరుప్రజలు దూరమైనారు. ఇప్పుడు వారు ఆమె దయకు అత్యంతంగా పాత్రులై, తాము పుష్కలంగా తినడమేగాక యితరులకు యింత పెట్టగలరు. ఈ పథకము త్వరితగతి పూర్తియై, దాని ఫలితాలను ఆ రైతులు పొందాలని నా అభిలాష. ఈ స్కీముమూలంగా నెల్లూరుతాలూకా ప్రజల సర్వోతోముఖాభివృద్ధికి కార్యరూపం పొందుతున్నది.

"ఆ ప్రాంత ప్రజల ప్రతినిధిగా నీవు ఆ స్కీముకొరకు ఎంతగానో కృషిచేసినావు. ఆ స్కీముకు ప్రారంభోత్సవము జరుగుతూ, దాని పరిపూర్తి కనుచూపు మేరలోవున్న యీ సమయంలో నీవు ధన్యుడవు.

"పకాశమానంగా పురకలూలేసే కనుపూరుకాల్వ నీరు, ఆ ప్రాంతప్రజల వదనాలను ఆనంద వికసితం చేయుగాక!"



శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి అధ్యక్షతన 14 తేది నెల్లూరులో జరిగిన రైతుసభలో 10 కోట్లు అప్పయిస్తే సోమశిల నిర్మిస్తామనే చల్లనికబురు వుదారంగా వినిపిస్తున్న నీటివసరుల మంత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు.



కనుపూరుకాల్వ శంఖుస్థాపన శుభవార్తనువిని 15 తేది వెంకటాచలంలో మంత్రుల దర్శనార్థం వేలాదిగా కూడిన రైతాంగం; తన నియోజకవర్గ ప్రజలకు ఒక మహత్కార్యం చేయగలిగాననే ఆనందంతో వుపన్యసిస్తున్న శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి.

## చంద్రశేఖరాపురం తిరునాళ్ల

శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివారి తిరునాళ్ల యీ సంవత్సరం 13, 14 తేదులలో అత్యంత వైభవంగా జరుపబడినది. వెనుకబడిన యీ ప్రాంతంలో, యీ కాటక పరిస్థితులలో కూడా మూడువేలమందికి అన్నదానం జరగడం విశేషం. శ్రీ స్వామి వారికి నిత్య పూజాదికాలు జరుగుటకు మాన్యం సంపాదించుటకుగూడా కృషి జరుగుతున్నది.


ఈ సందర్భంలో వెలిగండ్ల సమితివారు వ్యవసాయ ప్రదర్శనము, నాటక వినోద కార్యక్రమాలు ఏర్పాటుచేసి జనాకర్షణను

—కొరవ 10-వ పేజీలో.

## లుముంబా హత్య: చెన్నూరు హర్తాళ్!

లుముంబా, అతనిఅనుచరుల దారుణ హత్యకు విచారసూచకంగా గూడూరు తాలూకా చెన్నూరులో 17 తేది హర్తాళ్ జరిగింది. బైలర్లు, కూరగాయల అంగళ్లవారు ముఖ్యంగా యిందులో పాల్గొన్నారు. హైస్కూలు విద్యార్థులు ప్రత్యేకంగా సభజరిపి తమసంతాపాన్ని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హర్తాళ్‌లో పాల్గొన్నారు.

—దూది కృష్ణయ్య

# ఈ వారంలో మనదేశం

**** 3-వ పేజీ కొరవ ****

## పార్లమెంటు సమావేశం

పార్లమెంటు బడ్జెట్ సమావేశం గతవారం రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమైంది. రాజ్యసభ రాష్ట్రపతి ప్రసంగాన్ని చర్చించి ఆమోదించడం కూడ జరిగింది. ఈ వారం లోక్‌సభ చర్చిస్తున్నది. ఈ బడ్జెట్ సమావేశానికి సభ్యులందరూ హాజరుకావడం గమనార్హమైన విషయం. ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి సమర్పించే బడ్జెట్ విషయంలో ఆసక్తితో గాకుండా యెన్నికలు సమీపిస్తున్నందున శాసనచర్చలలో పాల్గొని ప్రజల ప్రజలదృష్టిని ఆకర్షించడానికే గావచ్చు లేదా కాంగ్రెసు సభ్యులకు సంబంధించి వారి కృషిపై హైకమాండుకు రిపోర్టు సమర్పించబడుతున్నది కాబట్టి మళ్లీ టిక్కెట్టుపొందే దృష్టితో గాని యెట్లయితేనేమి ఈసారి పార్లమెంటు సమావేశాలకు సభ్యులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. అదీగాక కాంగోలో లుముంబాహత్య, హిందువత్సర్యాత ప్రాంతాలను దిగమింగాలనే చైనా వుద్దేశ్యాలు యిటీవల బహిర్గతం కావడం, మూడవ ప్రణాళిక ఆమోదం, ద్విసభ్య నియోజకవర్గాలరద్దు బిల్లు — యిట్లా అనేక ముఖ్యవిషయాలు సభ్యుల దృష్టిని ఆకర్షించడంవల్ల కూడ ఈసారి పార్లమెంటు సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. సరిహద్దుసమస్య విషయంలో ఇండియాప్రభుత్వ విధానం మినహా రాష్ట్రపతి ప్రసంగంలోకూడ చెప్పుకోదగిన, ఆకర్షణీయమైన అంశాలులేవు. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోను, లోక్‌సభలోను అది కేవలం గావుందని విమర్శలు చెలరేగినవి. సరిహద్దువివాదంలో చైనావైఖరి, జబ్బల్‌పూరు మతకలహాలుకూడ సభ్యుల విమర్శలకు గురైనవి. దాంతో ప్రసంగం చప్పగావుండినది. కాని ఫ్యూడల్ శక్తుల, మతశక్తుల పునరుద్ధరణ, భారత కమ్యూనిస్టు పార్టీ, భారతదేశానికిగల మూడుప్రమాదాలని చెప్తూ ప్ర. సో. పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా చేసిన ప్రసంగం అందరినీ ఆకర్షించింది. ద్విసభ్య నియోజకవర్గాల రద్దు బిల్లు చర్చించబడి, ఉభయసభల ఆమోదం పొందినది.

## ఆంధ్రరాజకీయాలు

(మొదటి పేజీ కొరవ)

లకు సంబంధించి ఏదీ అసాధ్యమనిగాని, అసంభవమనిగాని చెప్పేసాహసం ఏ రాజకీయ పరిశీలకునికుంటుంది?

ఆంధ్ర రాజకీయాల భవిష్యత్ స్వరూపం నేటి సమావేశాన్నిబట్టి కొంత వూహించగలిగి వుండవచ్చును.

* * *

శాసనసభ సమావేశం ప్రారంభం కావడం తోనే, మంత్రివర్గ విస్తరణను గూర్చిన వూహాగానాలు వెలువడుతున్నవి. ఈ విస్తరణలో వుండబోయే వారిలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారి పేరు కూడా కనబడుతున్నది. కాని గత వారంలో నెల్లూరు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రుల వుపన్యాసాలను, ధోరణులను గమనించిన వారికి విస్తరణ విషయంలో శ్రీ సుబ్బారెడ్డి గారిపేరు వుపహరించబడడం విచిత్రంగా, విడ్డూరంగా తోస్తున్నది. సుబ్బారెడ్డి గారికి మంత్రిత్వం లభ్యమౌతుందంటే, సాధ్యమైతే వారికి రాజకీయంగా కాలూనే చోటుకూడా లేకుండా చేయాలనే తలంపు ప్రభుత్వం వారి వుపన్యాసాలలో ద్యోతకమైంది. అందువల్ల మంత్రివర్గ విస్తరణలో [illegible] సుబ్బారెడ్డి గారి పేరు వుపహరించబడడం జరిగితే, అది [illegible]

గుర్తెరుగక, మామూలు ధోరణిలో వుంచే వార్తలుగా భావించవలసి వుంటుంది.

* * *

మంత్రివర్గంమీద ఫిర్యాదులు చేసే అధికార దుర్వినియోగం, ముఠాపాలన ఆరోపణలు యదార్థమేననే అభిప్రాయం ప్రజలలో కలుగుటకు దోహదమిస్తున్నవి — ఈ సమయంలో వెలువడిన రెండు హైకోర్టుతీర్పులు. ఒకటి శ్రీ పట్టాభిరామారావుగారికి సంబంధించినది, రెండవది గుంటూరు—ఏలూరు జిల్లా మార్కెటింగు సొసైటీలకు సంబంధించినది. ఏటి రెంటిలోగూడా కోర్టుతీర్పులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పరిణమించినవి. ఇందులో రెండవతీర్పు వివరం యింకా అందకపోయినా, తమ ముఠాప్రాబల్యానికి అధికారాన్ని దుర్వినియోగపరచడంలో అధికారంలో వున్నవారు జంకుగొంకు లేకుండ వ్యవహరిస్తున్నారని వాటివల్ల అభిప్రాయపడవలసి వస్తున్నది. మంత్రివర్గం మీద యూనిటీఫ్రంటు చేసే ప్రచారంకంటే యీ తీర్పులు శతాధికంగా వ్యతిరేకఫలితాన్ని కల్గిస్తవి. బాధ్యులైన మంత్రులు, ఫిర్యాదువారికి గాకపోయినా, ప్రజలకైనా సంజాయిషీ చెప్పుకోవలసిన పరిస్థితిని కలిగిస్తున్నవి.

—మా రాజకీయ పరిశీలకుడు.



14 తేది నెల్లూరులో జరిగిన వెనుకబడినజాతుల మహాసభకు పోతున్న సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మాసుమాబీగం, నెల్లూరు ప్రథమ పౌరుడు శ్రీ మహబూబ్‌ఖాన్‌సాహెబ్.






Edited, Printed and Published by K. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.